ఉచితంగా 11 రకాల ప్రభుత్వ సేవలు

- జగనన్న సురక్ష క్యాంపులకు స్పందన
- ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేసిన లబ్ధిదారులు
- సర్వీస్ ఫీజు లేకుండా ధ్రువ పత్రాల అందజేత





లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమిషనర్ కే.ప్రమీల, బి.కొత్తకోట: వీరంగిలో ధ్రువీకరణపత్రాలు అందిస్తున్న ఆర్డీఓ మురళి

మదనపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా 11 రకాల ప్రభుత్వ సేవలను అందించడం కోసం ‘జగనన్న సురక్ష’ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. కార్యక్రమం ద్వారా ప్రజల వినతులను సంతృప్తస్థాయిలో పరిష్కరించి, ఏ ఒక్కరూ మిగిలిపోకుండా అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడమే లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, ఎంపీపీ రెడ్డెమ్మ, జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, స్పెషల్‌ఆఫీసర్ ధనలక్ష్మి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా తొలిరోజు శనివారం మదనపల్లె మండలం సీటీఎం-1, వేంపల్లె గ్రామ సచివాలయాలు, మున్సిపాలిటీ పరిధిలోని అమ్మచెరువుమిట్ట, వైఎస్సార్ నగర్, ముజీబ్‌నగర్, శివాజీనగర్, గొల్లపల్లె వార్డు సచివాలయాలవారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించారు. ఇంటింటి సర్వేలో భాగంగా వలంటీర్లు, సచివాలయ సారథులు, ప్రజా ప్రతినిధులకు స్థానికులు తెలిపిన పథకాల సమస్యలను పరిష్కరించారు. ఎలాంటి సర్వీస్‌చార్జీలు లేకుండా కుల,నివాస, ఆదాయ, కుటుంబ, జనన, మరణ, వివాహధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, తహసీల్దార్ మహబూబ్‌చాంద్, ఎంపీడీఓ భానుప్రసాద్, వైస్‌చైర్మన్‌లు జింకాచలపతి, నూర్‌ఆజం, సర్పంచ్ ఆనందపార్థసారథి, ఆదెమ్మ, కౌన్సిలర్‌లు మేస్త్రీ శ్రీనివాసులు, ఆర్.వి.శివారెడ్డి, భానుప్రకాష్, పాలగిరి రమీజా, పి.మౌనిక, ప్రసాద్‌బాబు, రాజేష్, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, జేసీఎస్ మున్సిపల్ ఇన్‌చార్జ్ మునిశేఖర్, వీరప్రతాప్ పాల్గొన్నారు.

పేద ప్రజలకు వరం

కేవీపల్లె : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరమని ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మాపురం, సొరకాయలపేట గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి సర్వీస్ ఫీజు లేకుండా 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కాలపాకుల భాస్కర్ నాయుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రదీప్‌రెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, తహసీల్దార్ నరసింహులు ఎంపీడీవో ఉపేంద్ర, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య పాల్గొన్నారు.

పైసా ఖర్చు లేకుండా రెవెన్యూ సేవలు

బి.కొత్తకోట: ప్రజలపై పైసా భారం పడకుండా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రెవెన్యూ సేవలు ఉచితంగా అందిస్తోందని ఆర్డీఓ ఎంఎస్.మురళి అన్నారు. శనివారం మండలంలోని బీరంగి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమ ప్రారంభ సభలో ఆర్డీఓ మురళి మాట్లాడారు. జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాలు అందని అర్హులకు న్యాయం చేస్తామని, అనర్హులు పదేపదే దరఖాస్తులు చేయవద్దని కోరారు. తహసీల్దార్ రఫీక్ అహ్మద్, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, సర్పంచులు గిరిజ, వెంకటరమణ, ఎంపీటీసీ యల్లప్ప, మాజీ వైస్‌ఎంపీపీ అరుణ్‌కుమార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్.నాసీర్‌వల్లీ పాల్గొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని తాకాటంవారిపల్లెలో నిర్వహించిన జగనన్న సురక్ష సభలో డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ అన్సారీ, మేనేజర్ బి.రమాదేవి, సచివాలయాల మండల కన్వీనర్ నేరేళ్ల రెడ్డిహరి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే..

పెద్దతిప్పసముద్రం: ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష ప్రధాన ఉద్దేశమని ఆర్డీవో మురళి అన్నారు. శనివారం మండలంలోని అంకిరెడ్డిపల్లిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కారిస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు పలు ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ మండల కన్వీనర్ డ్రైవ్ రమణ, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: ఇంటింటికి ప్రభుత్వ సేవలతో పాటు సంక్షేమ పథకాలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని స్పెషల్ ఆఫీసర్ బి.నందప్ప తెలిపారు. శనివారం కోటకొండలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్వేలో గుర్తించిన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తాళ్ల అరుణ, డీఎల్‌డీఓ లక్ష్మీపతి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉచితంగా ధ్రువ పత్రాల పంపిణీ

ములకలచెరువు: మండలంలోని పెద్దపాళ్యం, దేవలచెరువులో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా ప్రజా సమస్యలను ఆలకించి వాటిని పరిష్కరించడమే లక్ష్యమని ఎంపీపీ ఎంపీపీ సాయిలీల, ఎంపీడీవో అశ్విని, జేసీఎస్ కన్వీనర్ రవీంద్రారెడ్డి అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శోభారాణి, మనోహరమ్మ, ఏపీఎం హరితో పాటు సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సర్వేఅధికారి జయరాజ్ అన్నారు. శనివారం మండలంలోని రామాపురం, అమిలేపల్లె సచివాలయాల్లో జగనన్న సురక్ష పథకం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా అమిలేపల్లె, రామాపురం సచివాలయల పరిధిలో సురక్ష పథకానికి దరఖాస్తు చేసుకొన్న 392 మందికి ఉచితంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజాబీ, ఎంపీడీఓ వెంకటేశులు, ఏపీ రెడ్డి సంఘం గౌరవాధ్యక్షుడు నారదరెడ్డి, ఆర్ఐ మహేష్, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఎల్వీరమణ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యం

పీలేరు : అర్హులెవరూ ప్రభుత్వ పథకాలకు అందకుండా మిగిలిపోకూడదని పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యక్రమంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ప్రభుత్వ సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా కన్వీనర్ మహిత, రాష్ట్ర కార్యదర్శి హుమయూన్, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, వైస్ ఎంపీపీలు హరిత, చలపతి, అమరనాథరెడ్డి, శ్రీనాథరెడ్డి, ఆనంద్, గడిబాషా, ఏఎస్. హబీబ్‌బాషా, తహసీల్దార్ ధనుంజయలు, ఎంపీడీవో మురళీమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దమండ్యం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైన్స్, జయాలజీ అధికారి రవి అన్నారు. మండలంలోని పెద్దమండ్యం గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఎస్ బాబా, బండ్రేవు గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ భారతిల అధ్యక్షతన వలంటీర్లు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జెడ్పీటీసీ పీరమ్మ, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, తహసీల్దార్ రాము, ఎంపీడీఓ శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం: వివిధ కారణాలతో పరిష్కారం కాకుండా నిలిచిపోయిన సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి , సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి తెలిపారు. శనివారం చెంబకూరు, మినికి గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జమున, రమణమ్మల అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, వైస్ ఎంపీపీలు రమణారెడ్డి, గంగాధర్ నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ నందా రెడ్డి, జిల్లా సురక్ష కార్యక్రమం కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, ఆర్‌బికె చైర్మన్ కృష్ణమూర్తి, మండల కోఆప్షన్ సభ్యుడు షంషీర్, తహసీల్దార్ దైవరాజన్, ఎంపీడీఓ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేదలకు మేలు

కలికిరి: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకంతో పేదలకు ఎంతో మేలు జరుగుతోందని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి అన్నారు. మండలంలోని పత్తేగడ, కలికిరి-3 గ్రామ సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష పథకంలో భాగంగా మంజూరైన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పత్తేగడ సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు 11 రకాల ప్రభుత్వ సేవలు ఇంటి వద్దనే అందుతున్నాయన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, తహసీల్దారు భాగ్యలత, ఎంపీడీఓ గంగయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు గొప్ప వరం

కలకడ : జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరమని ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు హారిక, సింగల్‌విండో అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కె.బాటవారిపల్లె ఉన్నతపాఠశాల, దేవపల్లె సచివాలయం గ్రామాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అవసరమైన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల సచివాలయల కన్వీనర్ మోహన్‌రాజు, కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు సత్వర సేవలు

వాల్మీకిపురం: ప్రజలకు సత్వర సేవలు అందించడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సచివాలయం 3లో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, మండల ప్రత్యేక అధికారి మూర్తి, సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, ఈవో ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.











కేవీపల్లె : సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న నాయకులు, ములకలచెరువు మండలంలో.. , గుర్రంకొండ మండలం రామాపురంలో.. , పీలేరు : సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి , రామసముద్రం: మాట్లాడుతున్న జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి

క్లుప్తంగా

నేడు ఎస్సీ కమిషన్ చైర్మన్ రాక

బి.కొత్తకోట: ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ శనివారం రాత్రి బి.కొత్తకోట మండలంలోని హార్సిలీహిల్స్ వస్తున్నారు. ఈ మేరకు స్థానిక అధికారులకు పర్యటన వివరాలు అందాయి. విజయవాడ నుంచి ఆయన నేరుగా హార్సిలీహిల్స్ చేరుకుని విడిది చేస్తారు. ఆదివారం ఉదయం 11 గంటలకు మదనపల్లెకు వెళ్లి అక్కడ ఎస్సీల భూ సమస్యలపై పరిశీలనలు చేస్తారు. సోమవారం ఉదయం ఇక్కడి నుంచి రాయచోటి నియోజకవర్గానికి వెళ్తారు.

పోస్టుమాస్టర్‌గా నిరంజన్

వాల్మీకిపురం: వాల్మీకిపురం పోస్టుమాస్టర్‌గా నిరంజన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న విశ్వనాథం పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో కలికిరి పోస్టుమాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నిరంజన్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసుకు వచ్చే ఖాతాదారులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలు అందిస్తామన్నారు.

నాటుసారా స్వాధీనం

పెద్దమండ్యం: మండలంలో నాటుసారా స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ రామాంజనేయుడు శనివారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దేనేనాయక్ తండాకు సమీపంలో నాటుసారా తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో దేనేనాయక్‌తండాకు చెందిన రమేష్‌నాయక్ పట్టుబడినట్లు చెప్పారు. ఇతని వద్ద 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

4న వాహనాల వేలం

బి.కొత్తకోట: కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన కేసులో సీజ్ చేసి బైక్, కార్లను వేలం వేసి విక్రయిస్తున్నట్టు ఎస్‌ఐ రామమోహన్ తెలిపారు. 4వ తేదీన నిర్వహించే వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

డిపో ఆదాయం పెంపునకు కృషి చేయాలి

మదనపల్లె సిటీ: డిపో ఆదాయం పెంపునకు అందరూ కలిసి కృషి చేయాలని ఆర్టీసీ 1-డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం డిపో గ్యారేజీలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ జూన్‌లో ఈపీకె 40.31, ఓఆర్ 75, కెఎంపీఎల్ 5.39 సాధించినట్లు తెలిపారు. అందరి సహకారంతోనే మంచి ఆదాయం సాధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ రేవతి, ఎంఎఫ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు పంపిణీ

వాల్మీకిపురం: పంచాయతీ కార్మికులకు శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి చేతులమీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం కాలువలు, రోడ్లు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పంచాయతీ కార్మికుల సేవలు ఎనలేనివని కొనియాడారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

రామసముద్రం: మండలంలోని చెంబకూరు పంచాయతీ దిగువపల్లె గ్రామానికి చెందిన నీరుగట్టి శ్రీనివాసులు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కండువా వేసుకున్నారు. గత నెలలో తాను సొంత పనిమీద రామసముద్రం సబ్‌స్టేషన్‌కు వెళ్లినప్పుడు తన ప్రమేయం లేకుండా టీడీపీ నేతలు మభ్యపెట్టి టీడీపీలో చేరినట్లు పత్రిక ప్రకటన ఇచ్చారన్నారు. అయితే తాను ఎల్లప్పుడు వైఎస్సార్‌సీపీ సేవకుడిని తెలిపారు.

జూదరుల అరెస్ట్

పెద్దమండ్యం: జూదం ఆడుతున్న ఆరుగురిని శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ రామాంజనేయుడు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బండమీదపల్లె పంచాయతీ అంగదాలవారిపల్లెకు సమీపంలో జూదం ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. జూదరుల నుంచి రూ. 5230 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సివిల్ సర్జన్‌గా హరగోపాల్



మదనపల్లె : ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సివిల్ సర్జన్‌గా డాక్టర్ హరగోపాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మెడికల్ సూపరింటెండెంట్ పద్మాంజలిదేవిని కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. ఇక్కడ పనిచేస్తున్న సివిల్ సర్జన్ డాక్టర్ రామమూర్తినాయక్ పలమనేరుకు బదిలీ కాగా, అక్కడ పనిచేస్తున్న డాక్టర్ హరగోపాల్ మదనపల్లె జిల్లా ఆస్పత్రికి వచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.90 లక్షలు మంజూరు

కురబలకోట: మండలంలోని తెట్టు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 90 లక్షలు మంజూరైనట్లు ఆ గ్రామ సర్పంచ్ నులక మనోహర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొరివి జగన్నాథ రెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి సహకారంతో సీజీఎఫ్ ఎయిడెడ్ కింద ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు.

సీహెచ్‌ఓలకు వృత్తినైపుణ్యాలపై శిక్షణ



శిక్షణ పూర్తిచేసుకున్న సీహెచ్‌ఓలకు సర్టిఫికెట్లు అందిస్తున్న డీపీఎంఓ లోకవర్ధన్

మదనపల్లె : జిల్లాలోని సమాజ ఆరోగ్య అధికారులు (సీహెచ్‌ఓ/ఎం.ఎల్.హెచ్.పి)లకు వృత్తినైపుణ్యాలపై ఒకో బ్యాచ్‌కు ఆరురోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్ తెలిపారు. శనివారం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలితో కలిసి సీహెచ్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకవర్ధన్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 354 మందికి రెండునెలల పాటు ఒక్కో బ్యాచ్‌కు 40మంది చొప్పున 9 బ్యాచ్‌లకు మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో శిక్షణ ఇస్తామన్నారు. వృత్తినైపుణ్యాల్లో భాగంగా కాలిన గాయాలకు, రోడ్డుప్రమాద బాధితులకు చికిత్స, ఎమర్జెన్సీ మెడికల్ కేర్, గాయాలకు కట్లు కట్టడం, కుట్లు, ఇంజెక్షన్‌లు వేయడం, ఐ.వి.ఫ్లూయిడ్స్ పెట్టడం, ప్రాథమిక చికిత్స, కుక్కకాటుకు చికిత్స, ఇతర నర్సింగ్ సేవలకు సంబంధించి శిక్షణ ఇస్తామన్నారు. బీఎస్సీ నర్సింగ్‌లో భాగంగా సీహెచ్‌ఓలు శిక్షణ పొంది ఉంటారని, ప్రస్తుతం మరింత లోతైన అవగాహనతో క్లినికల్ మేనేజ్‌మెంట్‌లో సామర్థ్యం పెంపొందించి అభివృద్ధి చేయడమే శిక్షణ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తిచేసుకున్న ఐదో బ్యాచ్ సీహెచ్‌ఓలకు సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా ఎన్‌సీడీ నోడల్ అధికారి డాక్టర్.శేషగిరిబాబు, డీపీఎంఓ శంభూప్రసాద్, వేణుగోపాల్, హెల్త్‌ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ, టీబీ పర్యవేక్షకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రజలు సుభిక్షం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

కురబలకోట: సాగు నీటి సమస్య లేదు. తాగు నీటి సమస్య అసలే లేదు. వివిధ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. చెరువుల్లో బావుల్లో నీళ్లున్నాయి..పల్లెలకు రోడ్లు పడ్డాయి..రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోంది..ప్రజలు సుభిక్షంగా ఉన్నారు..ఇంత మంచి కాలం ఎన్నడైనా చూశారా..ఇందంతా సీఎం జగన్ పాలన గొప్పతనమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. నియోజక వర్గానికి సంబంధించి శనివారం ఆయన అంగళ్లు, ముదివేడులలో జగనన్న సురక్ష కార్యక్రమాలను ప్రారంభించారు. ఆ గ్రామ సర్పంచులు పోరెడ్డి విశ్వారెడ్డి, సహనాజ్ బేగం ఆధ్వర్యంలో జరిగిన సభల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో జగనన్న సురక్ష సరికొత్త అధ్యాయమన్నారు. ఇంత మంచి కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. గత ప్రభుత్వాల్లో ప్రజలు పనుల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగేవారన్నారు. సీఎం జగన్ పాలనలో అధికారులు, ఉద్యోగులే వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల చుట్టూ తిరుగుతన్నారన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా సంతృప్త స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీటీసీ బైసాని జ్యోతి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖరెడ్డి, ఎంపీపీ బి.దస్తగిరి, ముదివేడు ఫిరోజ్‌ఖాన్, అంజాద్‌ఖాన్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, తహసీల్దారు భీమేశ్వరరావు, ఎంపీడీఓ దిలీప్‌కుమార్, భూదేవి, డీఆర్ ఉమాపతిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



అగ్రహారం గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపును పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

నిమ్మనపల్లె : అర్హులందరికీ వందశాతం సంక్షేమ పథకాలు అందేలా జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తోందని ఉమ్మడి చిత్తూరు జిల్లా జెడ్పీచైర్మన్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని అగ్రహారం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 11రకాల ధృవపత్రాలను ఆయా గ్రామంలోనే ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. అంతకుముందు మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సచివాలయ ఇన్‌చార్జ్ రామ్మోహన్‌రెడ్డి, కొమ్మేపల్లెశ్రీనివాసులురెడ్డి, యుగంధరరెడ్డి నివాళులర్పించారు. ఎంపీడీఓ శేషగిరిరావు ఆధ్వర్యంలో బండ్లపై, తహసీల్దార్ సీ.ఆర్.మంజుల ఆధ్వర్యంలో అగ్రహారం గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఏపీఎంఐపీ డీఎంఐఓ వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గారబురుజు రమణారెడ్డి, సర్పంచ్ ఉషారాణి, వెంకటరత్న, నాయకులు కైలాసపతి, దయాకరరెడ్డి, శ్రీనివాసులు, సుధాకర, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

పీలేరు : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మేళ్లచెరువు పంచాయతీ ఎగువ కొత్తపల్లె, దిగువ కొత్తపల్లె, హరిజనవాడ, రెడ్డివారిపల్లె, వడ్డిపల్లె, రాజీవ్‌నగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వివరాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్ ప్రకారం లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు చిన్నకొండయ్య, డాక్టర్ హబీబ్‌బాషా, వైస్ ఎంపీపీ ఎన్.వి. చలపతి, ఎంపీపీ కిరణ్‌కుమార్‌నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉత్తమ వైద్యసేవలు

కలకడ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉత్తమ వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొండయ్య ఆదేశించారు. శనివారం మండలంలోని ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ పరిధిలోని దేవులపల్లె విలేజ్ క్లినిక్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. అలాగే వైఎస్సార్ ఉచిత కంటివెలుగు కార్యక్రమం తనిఖీ చేశారు. 50 సంవత్సరాల పైబడిన వారు కంటిచూపు చెక్ చేసుకోవాలని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ సేవలను అందజేస్తున్నారని, అవరమైనవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్‌లు కిషోర్‌కుమార్‌రెడ్డి, జవహర్ బాబు, ఆరోగ్య విస్తరణ అధికారి జయరామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

దళితులపై వేధింపులు తగవు

పీలేరు రూరల్ : దళితులపై పెత్తందార్ల వేధింపులు తగవని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. ధరణికుమార్ అన్నారు. శనివారం పీలేరులో నిర్వహించిన మాలమహానాడు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం తిరుమలాయపాలెంలో మాలలపై అధిపత్య పెత్తందారులు చేస్తున్న అరాచకాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

కేవీపల్లె : అరుంధతి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బాటవారిపల్లె హరిజనవాడ, కేవీపల్లె హరిజనవాడ, బైనేని హరిజనవాడలోని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా అరుంధతి సేవా సమితి నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకోవడానికి తమవంతు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు ముల్లంగి చంద్రయ్య, ఎంఈఎఫ్ నాయకులు ఆంజనేయులు, అరుంధతి సేవా సమితి సభ్యులు రమేష్, శివప్రసాద్, విజయభాస్కర్, శ్రీరాములు, అమృతపూరి వీరాంజనేయులు పాల్గొన్నారు.

వందశాతం లక్ష్యాలు సాధించాలి

వాల్మీకిపురం: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో వందశాతం లక్ష్యాలు సాధించాలని జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. శనివారం మండలంలోని చింతపర్తి పీహెచ్‌సీ కేంద్రాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్‌సీడీ, సీడీ సర్వే, ఆరోగ్యశ్రీ, వెక్టార్ కంట్రోల్ హైజీన్ ఆప్, ఆర్.సి హెచ్ పోర్టల్ నిర్వహణ, అనిమియా ముక్త భారత్, గ్రామ పారిశుద్ధ్య, పోషణ, జన ఆరోగ్య సమితి ఖాతాల నిర్వహణపై అవగాహన కల్పించారు. జిల్లా ఎన్‌సీడీ నోడల్ అధికారి డాక్టర్ శేషగిరి బాబు, డాక్టర్ మానస, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలోనే మైనార్టీల అభివృద్ధి

గుర్రంకొండ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే మైనార్టీలు అభివృద్ధి చెందుతున్నారని రాష్ట్ర ఉర్దూఅకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌కలీమ్, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కరీముల్లా అన్నారు. శనివారం మండలంలోని సంగసముద్రం గ్రామంలో హర్‌దిల్ మే వైఎస్సార్-హమ్‌సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ హయంలో మైనార్టీలను ఎవరూ పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత జగనన్న ప్రభుత్వంలోనే మైనార్టీలకు తగిన గుర్తింపు వచ్చిందన్నారు. గత చంద్రబాబు పాలనలో నాలుగేళ్లపాటు మైనార్టీలకు మంత్రి వర్గంలో చోటు లేకుండా చేశారన్నారు. జగనన్న తమ పాలనలో మైనార్టీలకు ఉపముఖ్యమంత్రి పదవి, శాసనమండలిలో డిప్యూటీ చైర్మన్‌తో పాటు నలగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు ఇచ్చి సముచిత స్థానం కల్పించారన్నారు. పెద్దిరెడ్డి, చింతల కుటుంబాలు తరతరాలుగా మైనార్టీలకు సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ చింతిర్ల నాగేంద్ర, నాయకులు మున్నా, మగ్దూమ్‌సాహేబ్, బాబ్‌జాన్, సాదిక్, మురాషావలీ, ఖలీల్‌సాహెబ్ పాల్గొన్నారు.



